జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
ఆదివారం, జనవరి 25, 2025 పేజీలు: 8



## ప్రజలకు మెరుగైన వైద్య
# సేవలందించాలి

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**
**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**
**ఆయుష్మాన్ భారత్ సేవల అమలుపై కలెక్టర్ ఆరా**



**కల్వకుర్తి, జనవరి 24 (ప్రజా జ్యోతి):** ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. శనివారం వెల్దండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వైద్య సేవల నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓపీ నమోదు విభాగం, ల్యాబొరేటరీ, ఇన్?పేషెంట్ వార్డు సహా ఇతర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలు,

- మిగతా 2లో..

## నల్లమల్లలో మావోయిస్టుల
# అరెస్ట్..

- ఇద్దరు నక్సల్స్ పై 28 లక్షల రివార్డు
- ముగ్గురు నక్సల్స్ సానుభూతిల అరెస్ట్
- మావోష్టులు జనజీవన స్రవంతిలో జీవనం కొనసాగించాలి
- నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్



నాగర్ కర్నూల్ జనవరి 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల అచ్చంపేట ప్రాంతంలో.. మావోయిస్టుల కార్యకలాపాలను పునరుద్ధరించడానికి కుట్ర పన్నుతున్న నేపథ్యంలో ఇద్దరు కీలక మావోయిస్టు నేతలతో పాటు ముగ్గురు సానుభూతి పరులను శనివారం అరెస్టు చేయడంతో నల్లమల్ల ప్రాంతంలో కలకలం రేపిన ఘటన చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ వెల్లడించిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. మావోయిస్టు ఏవన్

- మిగతా 2లో..

## పీఎం శ్రీ నిధులను పూర్తిస్థాయిలో
# వినియోగించాలి

**- పీఎం శ్రీ పాఠశాలల హెడ్‌మాస్టర్లకు కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశం**



**మహబూబ్‌నగర్, జనవరి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

పీఎం శ్రీ పాఠశాలలకు మంజూరైన నిధులను సంపూర్ణంగా, సమర్థవంతంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. శనివారం కలెక్టర్ వి.సి కార్యాలయంలో పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.

పీఎం శ్రీ పథకం పరిధిలో ఉన్న పాఠశాలల్లో యోగా, సైన్స్, గణిత ప్రయోగాలకు అవసరమైన పరికరాల కొనుగోలు, విద్యార్థులకు విజ్ఞాన--పరిశ్రమల అవగాహన పర్యటనలు, కళలు--హస్తకళల వంటి సహపాఠ్య, పాఠ్యేతర కార్యక్రమాల నిర్వహణ కోసం మంజూరైన నిధులను నిర్ణీత కాలవ్యవధిలో

- మిగతా 2లో..

## డాక్టర్లే రోడ్డు భద్రతకు బ్రాండ్
# అంబాసిడర్లు



‘అరైవ్ అలైవ్’ కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎస్పీ డి. జానకి

2 లో

## అనాథ బాలికలకు ఆశ్రయంగా బాలసదన్
# కొత్త భవనం

- రూ. 1.34 కోట్లతో నిర్మాణం
- జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ప్రారంభం

2 లో



# మున్సిపల్ చైర్మన్ బరిలో .. సుంకరి నిర్మల బాలరాజ్

**- రెండు పర్యాయాలు కౌన్సిలర్ గా రాజకీయ అనుభవం**

**-అచ్చంపేట పట్టణ ప్రజలు అవకాశామిస్తే**

**-అచ్చంపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా**



**నాగర్ కర్నూల్ జనవరి 24(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రం రెండో వార్డ్ కౌన్సిలర్ గా శివ భక్తునిగా కొనసాగుతున్న సుంకరి నిర్మల బాలరాజ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్లో భాగంగా అచ్చంపేట మున్సిపాలిటీ బీసీ మహిళకు కేటాయించడం ద్వారా అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ స్థానానికి బరిలో ఉన్నట్టు ప్రజా జ్యోతి దినపత్రికకు కౌన్సిలర్ నిర్మల బాలరాజ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట పట్టణం రెండో వార్డ్ నుంచి రెండు పర్యాయాలు కౌన్సిలర్ గా గెలవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి పనుల్లో నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందజేయడంలో రాజకీయ అనుభవం ఉన్నదని, కాంగ్రెస్ పార్టీ తరఫున మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా ఒక మారు అవకాశం ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ వద్దకు చేర్మెన్ ప్రస్తావన తీసుకొని వెళ్తామన్నారు . అదేవిధంగా ఉదయాన్నే శివున్ని పూజించిన అనంతరమే కాలనీలో తిరగడం నిత్య ప్రక్రియగా కొనసాగించడం విశేషం. అదేవిధంగా గత 18 సంవత్సరాల నుంచి పాదయాత్రగా వివిధ రాష్ట్రాల నుంచి ఉమ్మడి జిల్లాల నుంచి తరలివస్తున్న.. శివ స్వాములకు సాయి నగర్ కాలనీకి చెందిన తమ బృందంతో అన్నదాన కార్యక్రమాలతో పాటు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని సుంకరి నిర్మల బాలరాజ్ ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని శిథిలావస్థలో ఉన్న అనేక ఆలయాలను పునరుద్ధరించి.. పెయింటింగ్స్ వేసి ప్రజలు సందర్శించే విధంగా వెలుగులోకి తీసుకురావడం జరిగిందని కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్ పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లు ఖరారు అవడం ద్వారా రజక కులానికి చెందిన మహిళకు ఒక మారు అవకాశం ఇవ్వాలని పట్టణ ప్రజలకు కాలనీవాసులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా అచ్చంపేట మున్సిపాలిటీ చైర్మన్ స్థానం బీసీ మహిళకు కేటాయించడం తో చైర్మన్ స్థానంపై ఆశావాహుల్లో ఉత్కంఠ నెలకొంది . ఇప్పటికే అధిష్టానం వద్ద ఎవరి ప్రయత్నాలు వారు కొనసాగిస్తున్నారని విశ్వసనీయమైన సమాచారం. కాగా అచ్చంపేట పట్టణంలో ఎక్కడ చూసిన మున్సిపల్ ఎన్నికల చర్చ జోరుగా కొనసాగుతుంది. ఏది ఏమైనాప్పటికీ అధిష్టానం ఎవరికీ అవకాశం కల్పిస్తుందో నోటిఫికేషన్ వచ్చే వరకు, వేచి చూడాల్సిందే అని పట్టణ ప్రజలు సీనియర్ సిటిజన్స్ మేధావులు రాజకీయ విశ్లేషకులుచర్చించుకుంటున్నారు

# మద్దూర్‌లో రూ.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎనముల తిరుపతిరెడ్డి

**మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుంది:మద్దూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జీ. నర్సిములు**



**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి24:**

నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో రూ.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శనివారం రోజు కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎనముల తిరుపతిరెడ్డి ఘనంగా శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమానికి కొడంగల్ కాంగ్రెస్ ఇన్చార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి మరియు నారాయణపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రజల అవసరాలకు అనుగుణంగా మున్సిపాలిటీ పరిధిలో రహదారులు,డ్రైనేజీ,త్రాగునీటి సరఫరా విద్యుత్,పారిశుద్ధ్య వ్యవస్థలను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రతి వార్డు,ప్రతి కాలనీలో అభివృద్ధి ఫలాలు స్పష్టంగా కనిపించేలా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలని కోరారు.నాయకులు,కార్యకర్తల హాజరు

ఈ కార్యక్రమంలో కాడ వెంకటరెడ్డి,మద్దూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సిములు,మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి,లక్ష్మీనారాయణ రెడ్డి,రమేష్ రెడ్డి,కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది బీములు,జిల్లా ఓబీసీ చైర్మన్ గొల్ల కృష్ణయ్య,మాగనూర్ ఉమ్మడి మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,రవి పటేల్,మండల ఉపాధ్యక్షుడు సి.చంద్రప్ప,వీరారెడ్డి, హన్మీరెడ్డి,తదితర పార్టీ నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రూ.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనుల వల్ల మద్దూర్ పట్టణ రూపురేఖలు మారనున్నాయని,ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందనున్నాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**వంగూర్ జనవరి 24 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల కేంద్రంలో ఇటీవల షార్ట్ సర్క్యూట్ కు గురై పూర్తిగా దగ్ధమైన ఇల్లు, ఇంటి సామాగ్రి కాలిపోయి నష్టం వాటిల్లడంతో చిన్ననాటి మిత్రుడు 1986-87 10వ, తరగతి బ్యాచ్ క్రీ,శే. బండపల్లి బాలస్వామి (ఆంధ్రజ్యోతి విలేకర్) కుటుంబానికి, వారి పిల్లలపై చదువులకు అండగా నిలవాలని సహృదయం తో వంగూరు గ్రామ సర్పంచ్ పురుగుల యాదయ్య, మాజీ సర్పంచ్ వి.గణేష్ రావు, దీ.శివ రాములు, +.శ్రీనివాసులు, చంద్రమౌళి (ఉల్లంపల్లి), గోవర్ధనగిరి, మొహమ్మద్, వజ్రలింగం, కోటలక్ష్మయ్య ,ఉమారాణి, అశోక్, రాధా, శంకర్, ప్రసాద్, చంద్రశేఖర్, మిత్రులు నిర్ణయించుకొని 52,500 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.



# ఎంఎల్టీ పరీక్షల్లో గద్వాల జిల్లా సెకండ్ టాపర్గా నక్కల విజయరాణి



**కేటిదొడ్డి జనవరి 24(ప్రజా జ్యోతి):**

జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల,కేటీ దొడ్డి గ్రామానికి చెందిన విద్యార్థిని నక్కల విజయరాణి ఎంఎల్?టీ పరీక్షల్లో గద్వాల జిల్లా స్థాయిలో సెకండ్ టాపర్?గా నిలిచి కళాశాలకు,గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.నక్కల నర్సింలు,నక్కల లక్ష్మి దంపతుల కూతురైన విజయరాణి కఠిన శ్రమ, పట్టుదలతో ఈ ఘనతను సాధించిందని ఎం ఆర్ పి ఎస్ నాయకులు అభినందించారు.ఈ సందర్భంగా కేటిదొడ్డి ఎంఆర్?పీఎస్ మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్యమాదిగ ఆధ్వర్యంలో నక్కల విజయరాణిని ఘనంగా శాలువాతో సత్కరించి, సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నాయకులు పాల్గొని విజయరాణి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతం నుంచి జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన విజయరాణి ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఇర్కిచేడు దిందప్ప మాదిగ,కే టి దొడ్డి గ్రామ అధ్యక్షులు నక్కలనర్సింలు మాదిగ,చిన్నరెడ్డి మాదిగ, విష్ణుమాదిగ,నర్సింలు మాదిగ,గోపి మాదిగ,సూర్య బాయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు జిల్లా కలెక్టర్ కు ఆహ్వానం



**గద్వాల జనవరి24(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

గద్వాల పట్టణంలోని కోటలో గల శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ కి దేవాలయ విచారణ కర్త దీన్నే ప్రభాకర్ రావు శనివారం అందజేసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు.మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ఆధ్వర్యంలో జరిగే బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతాయని కలెక్టర్కు వివరించారు.ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ శ్రీపాద జోషి,ఆలయ అర్చకులు సుజయేంద్ర తదితరులు ఉన్నారు.

# మగ్గంపల్లి గ్రామపంచాయతీకి సందర్శించిన ఎంపిడివో

**మునిపల్లి జనవరి 24 ప్రజాజ్యోతి:**

మునిపల్లి మండలం కొత్తగా వచ్చిన ఎంపీడీవో మగ్గంపల్లి గ్రామపంచాయతీకి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనకు సన్మానించడం జరిగింది. మాజీ ఉపసర్పంచ్ సంగమేశ్వర్ జంషీద్ పటేల్ దయానంద్ ప్రభాకర్ సిహెచ్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి బిజెపికే సాధ్యం

### మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలి... పట్టణ కార్యకర్తల సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయశ్రీ



**సదాశివపేట జనవరి 24 ప్రజాజ్యోతి:**
అభివృద్ధి బిజెపి కే సాధ్యమని జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించి జెండా ఎగరవేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయశ్రీ అన్నారు శనివారం బిజెపి పట్టణ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షురాలు ఓదెల రాజేశ్వరి మాణిక్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఉచిత హామీలతో గద్దినేకి ప్రజలను మోసం చేస్తుందన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ. బిఆర్ఎస్ పార్టీలు దొందు దొందేనని బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తెలియపరచి బిజెపి పార్టీ బలోపేతం కోసం కృషిచేయాలన్నారు. జరగనున్న ఎన్నికలలో మున్సిపల్ కార్యాలయం పైబిజెపిజెండాఎగరవెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే. జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావ్. పట్టణ ప్రధాన కార్యదర్శి హోసన్న గారి శ్రీశైలం. కావలి అనిత. మండల అధ్యక్షులు ఆదిత్య. బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీశైలం యాదవ్. బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు కే శ్రీనివాస్. బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు కూచిని సతీష్, పూరాన్ సింగ్, పట్టణ అధ్యక్షుడు శివలింగం. యువ మోర్చా నాయకులు అంతారం నవీన్. ధార రాజేష్ .సీనియర్ నాయకులు శ్రీకాంత్ రాజ్. కృష్ణ గౌడ్. నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్క ఫోటో వీడియో గ్రాఫర్ కుటుంబ భరోసా తప్పనిసరి

### జిల్లా కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్



**సదాశివపేట జనవరి 24 ప్రజాజ్యోతి:**
ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్క ఫోటో వీడియో గ్రాఫర్ లకు కుటుంబ భరోసా స్కీం తప్పనిసరి అని సంగారెడ్డి జిల్లా సంగం అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్ అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా ఫోటో ఠ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం పద్మశాలి భవనంలో ఏర్పాటు చేశారు. ముందుగా సమావేశంలో అందరి సభ్యుల సూచనలు తెలియజేశారు. అనంతరం అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యంగా సమావేశంలో చర్చించవలసిన ముఖ్య అంశాలు:
1. కుటుంబ భరోసా.. టిజిపివి డబ్ల్యూ ఏ ,ఏపీపీ కార్యక్రమం .
2. ఆధునిక ఏ ఐ సాంకేతికత దాని యొక్క ప్రాముఖ్యత, ఉపయోగాలపై చర్చ.
3. ఎల్ యి డి ఠడ్రోన్,సినిమాటిక్
4. సంఘంలో సభ్యత్వం దాని యొక్క ప్రాధాన్యత. 5. జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు సమస్యలు. వాటి పరిష్కారాలు.
6. ఫోటోగ్రాఫర్ల వాట్సాప్ గ్రూపుల్లో చర్చ.
7. జిల్లా ఠ మండల స్థాయి కార్యవర్గ లోపాలపై చర్చ.
8. జిల్లా స్థాయిలో ఒకే ప్రైస్ లిస్ట్?పై చర్చ. 9. జెరాక్స్ సెంటర్లు, ఇతర షాపుల్లో పాస్?ఫోటోలు/ఫోటోలు తీయడం గురించి.
10. స్థానిక సమస్యలు ఠ సభ్యుల అభిప్రాయాల సేకరణ.
11. ఫోటోగ్రాఫర్లకు వర్క్?షాప్, అవగాహన సదస్సు సంబంధించి. 12. ఇ ఎస్ ఐ వంటి 12 అంశాలపై సమావేశంలో చర్చించుకోవడం జరిగిందన్నారు. జిల్లాలలో మండలాల ఫోటోగ్రాఫర్లు కుటుంబ భరోసా స్కీములో నమోదు చేసుకోని వీడియో గ్రాఫర్ల కు కుటుంబ భరోసా స్కీం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి సభ్యత్వం అయ్యేలా కృషి చేయాల్సిన అవసరం మండల పీఎస్ టి లకు ఉందన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులందరూ అంకితభావంతో సంగం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బిట్ల రాజు. జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్. కోశాధికారి బాల రాజ్. తదితర జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రణించాలి

### -ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్





**నాగర్ కర్నూల్:జనవరి 24 ప్రజా జ్యోతి**
విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్ అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కాకతీయ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో ఉన్న ప్రతిభాను వెలికి తీసేందుకు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో భాగంగా కబడ్డీ,కోకో,క్రికెట్,క్యారం బోర్డ్,చెస్,ఫ్రాగ్,జంపింగ్,రన్నింగ్,హై జంప్,లాంగ్ జంప్,వంటి వివిధ క్రీడాపోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగాపాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించినప్పుడే మానసికంగా,ఆరోగ్యంగా ఉంటారని,విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు కీలక పాత్రను పోషిస్తాయని అన్నారు. పాఠశాల విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో రాణించే విధంగా పాఠశాల యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని అన్నారు. అనంతరం పోటీలలోగెలుపొందిన విద్యార్థులకు గణతంత్ర దినోత్సవంరోజు బహుమతులు,మేడల్సు అందజేయడంజరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడుమల్లికార్జున్ అన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య సభ్యులు శ్యామ్,రామకృష్ణ,అంజద్ అలీ, విద్యార్థులు పాల్గొన్నారు .

## బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు సుజాత కాంగ్రెస్ పార్టీ తీర్థం తీసుకున్నారు





**కొల్లాపూర్ జనవరి 24 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 1వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు పసుల సుజాత ఆమెతోపాటు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువల కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం సంస్కృతి శాఖ మంత్రి జూపల్లికృష్ణారావు. కార్యక్రమంలో కొల్లాపూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మాజీ ప్రజా ప్రతినిధులు జూపల్లి యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాగపూర్‌లో యూరియా కోసం రైతుల నిరీక్షణ



**రేవల్లి, జనవరి 24(ప్రజా జ్యోతి):**
వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్ గ్రామంలో రైతులు యూరియా కోసం పడిగాపులు పడుతున్నారు. రైతు వేదికల వద్ద సరఫరా కోసం ఎదురుచూస్తుండగా, కొరత లేకుండా తక్షణమే యూరియా అందించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు

## ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి నేటి పర్యటన వివరాలు



**నాగర్ కర్నూల్: జనవరి 24 ప్రజా జ్యోతి**
ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి నేడు(ఆదివారం) నియోజకవర్గ పర్యటన వివరాలుఇలా ఉన్నాయి. ఉదయం 11:00 గంటలకుతాడూరు మండలపరిధిలోని భలాన్ పల్లి లోనిసూర్యనారాయణ స్వామి ఆలయంలో జరిగేపూజ కార్యక్రమంలో పాల్గొంటారు,మధ్యాహ్నం 12:45 గంటలకు యత్మతాపూర్లో నూతనంగానిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్నిప్రారంభిస్తారు,01:30 కి తెలకపల్లి మండలజామిస్తాపూర్లోకాంగ్రెస్ సీనియర్ నాయకుడుశ్రీనివాస్ రెడ్డి మనవరాలి డోలాహారణశుభకార్యానికి హాజరవుతారు. మండల ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే కోరారు.

# కొల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న ప్రైవేటు వైద్యం దారి దోపిడి

**ప్రభుత్వ దావకాన ప్రజలకు భయం**
**పల్లెల్లో ప్రభుత్వ వైద్యం కరువు**
**కిరాణం షాపులో మెడికల్ మందుల విక్రయాలు**
**చెకింగ్లు చూస్తున్న డ్రగ్ ఇన్స్పెక్టర్ జిల్లా స్థాయి వైద్యాధికారులు**
**అమాయక ప్రజలకు అందని ప్రభుత్వ వైద్యం**
**గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధులకు అవస్థలు**





**కొల్లాపూర్ జనవరి 24 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన పాలకులు మారినా ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో పాలక ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందుతున్నాయని విమర్శలు ప్రజల నుండి వస్తున్నాయి. ఎందుకంటే గ్రామాల నుండి వైద్యం కొరకు ప్రజలు టౌన్ ప్రభుత్వ దావకానకు వస్తే సరైన వైద్యం అందుతుందో లేదో అనే భయంతో గజగజ వనికి పోతున్న బడుగు బలహీన వర్గాల ప్రజలు అనంతరం అందుబాటులో వైద్యులు లేక సరైన చికిత్స అందగా రోగులకు సూటిపడే ట్రీట్మెంట్ అందుతుందో లేదో అని ప్రజల గుండెల్లో ఓ భయం నాటుక పోయినది. అనుకోకుండా గ్రామంలో ప్రమాదం జరిగితే ప్రభుత్వ దావకానకు వస్తే ఇక్కడ మీకు సరిపడే పరికరాలు లేవు సరైన ట్రీట్మెంటు ఉండదు అని నాగర్కర్నూల్ జిల్లా ఆసుపత్రికి డెలివరీ చేస్తారు అంటే కొల్లాపూర్ ప్రాంతం నుండి నాగర్ కర్నూల్ జిల్లాకు పోవడానికి సుమారు 50 కిలోమీటర్ల దూరం ఉంటుంది సమయము.1 గంట పడుతుంది ఆలోపు ప్రమాదానికి గురైన బాధితుడు వారి చేతిలో ప్రాణం పెట్టుకొని కుటుంబ సభ్యులతో లబోదిబోమంటూ పరుగులు. 50 సంవత్సరాల నుండి ప్రభుత్వ దావకానల పరిస్థితి ఇలాగనే కొనసాగుతూ ఉన్నది మారేది ఎప్పుడు ప్రజల వైద్యానికి బాధ్యత భరోసా ఎవరు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయి 12 సంవత్సరాలు కాలం గడిచిన ప్రభుత్వలలో పాలకొలలో మార్పు ఎప్పుడు వస్తుంది పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉచితంగా ప్రభుత్వ వైద్యం అందించలేని ప్రభుత్వాలు ఈ రాష్ట్రాన్ని ఎందుకు పరిపాలిస్తున్నాయని ప్రజల విమర్శలు, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల కాలం గడిచిన కూడా ప్రభుత్వ ప్రజలకు అందించని ప్రభుత్వ వైద్యం ముఖ్యంగా నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గంలో విచ్చలవిడిగా ప్రైవేట్ వైద్యు శాలల డాక్టర్లు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ గ్రామీణ ప్రాంతాల ప్రజలను మోసం చేస్తూ వైద్యం అందిస్తున్నారని దోపిడీ చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ప్రైవేటు డాక్టర్లు ఇష్టారాజ్యంగా వైద్యం అందిస్తున్న తీరు పైన సంబంధిత జిల్లా వైద్యశాఖ అధికారులు తనిఖీలు చేసిన యధావిధిగా కొల్లాపూర్ నియోజకవర్గం లో మళ్లీ అలాగే జరుగుతూ ఉన్నాయి గ్రామీణ ప్రాంతాల్లో కిరాణా షాపుల్లో విచ్చలవిడిగా అనుమతి లేకుండా మెడికల్ షాపులు పెట్టుకొని నకిలీ టాబ్లెట్లు, విక్రయిస్తూ దోపిడీ చేస్తుంటే సంబంధిత నాగర్ కర్నూలు జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ మొక్కుబడిగా కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నాడని శాశ్విత పరిష్కారం లేదని ప్రజల అభిప్రాయాలు, ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రైవేటు దావకానల డాక్టర్ల పైన ఉక్కుపాదం మోపిన విషయం అందరికీ తెలిసిన విషయం గ్రామీణ ప్రాంత ప్రజల కోసం నాణ్యమైన వైద్యం అందించాలని దోపిడీ చేస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి హెచ్చరించిన నేపథ్యంలో కూడా విచ్చలవిడిగా ప్రైవేట్ డాక్టర్లు.గ్రామీణ ప్రాంతాలలో తెలిసి తెలవని టాబ్లెట్లు కిరాణా షాపులో అందిస్తూ వృద్ధాప్యంలోని వృద్ధులను కాటికి పంపిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.

ఈ విధంగా ఉన్నప్పటికీ మరో పక్క గ్రామీణ ప్రాంతాలలో సంబంధిత కిరాణం షాప్ యజమానులు మెడికల్ షాపు పేరుతో మందులు విక్రయిస్తూ నాణ్యతలేని మందులు నకిలీ మందులు విక్రయిస్తూ నట్టేట ముంచుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు,ప్రభుత్వం ఎందుకు పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందించలేక పోతుందని ప్రశ్నలు వస్తున్నాయి గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం నాణ్యమైన మందులతో పాటు ప్రభుత్వ డాక్టర్ ను ఎందుకు నియమించలేక పోతుందని కూడా ఆయా గ్రామాల ప్రజలుప్రశ్నిస్తున్నారు.ప్రజల్లో చైతన్యం వచ్చేవరకు ఈ వ్యవస్థలో మార్పు రాదని కూడా గ్రామాలలో మేధవులు అంటున్నారు

ప్రజలు తెలిసి తెలవక మందులు తీసుకోవడం రసీదు లేకుండా మందులు కొనుగోలు చేయడం తప్పని పరిస్థితి నెలకొన్నది ఇది రూపుమాపడానికి ప్రభుత్వం ఎందుకు శాశ్వత చర్యలు చేపట్టాలి లేదని ప్రజలు ప్రభుత్వాలకు ప్రశ్నలు,ఎక్కడ చూసినా అనేక రోగాల వ్యాధులతో ప్రజలు గ్రామాలలో భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రస్తుతం శీతాకాలంలో వృద్ధులు చలికి వణుకుతూ చలి జ్వరంతోపాటు దగ్గు, జలుబు, వంటి నొప్పులు, కీళ్ల నొప్పులు తదితర జబ్బులతో బాధపడుతున్నారు ఇలాంటి పేద ప్రజలకు ప్రభుత్వం గ్రామాల్లో ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు గ్రామాలలో సంబంధిత ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు, మండల కేంద్రంలోని స్టాప్ నర్సులు, మండల వైద్యాధికారి ఉన్నప్పటికీ గ్రామాలలో ప్రజలకు ప్రభుత్వం మందులు అందించడంలో విఫలమవుతున్నారని విమర్శలు వస్తున్నాయి,ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ముఖ్యంగా పెద్దకొత్తపల్లి, కోడేరు, కొల్లాపూర్, మండలాలలో దారుణంగా దారి దోపిడీ జరుగుతుందని విమర్శలు వస్తున్నాయి. వెంటనే నాగర్ కర్నూల్ జిల్లా వైద్యాధికారి తో పాటు సంబంధిత డ్రాగ్ ఇన్స్పెక్టర్ నిరంతరం గ్రామాలలో ఆకస్మిక తనిఖీలు చేయాలని వెంటనే ప్రభుత్వం గ్రామాలలో ఉచితంగా పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే విధంగా ప్రతి గ్రామంలో దవఖానాలు ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్ గతంలో ఉన్న బస్తి దవఖానాలు పేరుకు మాత్రం మొక్కుబడిగా పని చేశాయని ప్రభుత్వం మారిన వెంటనే పస్తి దవాఖానాలకు సుత్తి వచ్చిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా ఉన్నతాధికారులు పేద ప్రజలకు గ్రామాలలో ప్రభుత్వపరంగా వైద్య సేవలు అందిస్తూ ఉచితంగా మందులను రక్త పరీక్షలను చేయించాలని గ్రామాలలో ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

# భక్తి శ్రద్ధలతో శనేశ్వర స్వామికి తిలతైల అభిషేక పూజలు

### -పరమశివునికి రుద్రాభిషేక పూజలు

**నాగర్ కర్నూల్: జనవరి 24ప్రజా జ్యోతి**

శ్రీ విశ్వవాసు సంవత్సరం మాఘమాసం శుక్ల షష్టి శనివారం బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో వెలసిన శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహ దోష నివారణకు స్వామి వారికి తిలతైలా అభిషేకలు భక్తితో వైభవంగా జరిగాయి. శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ శనీశ్వర స్వామివారికి శివదీక్ష స్వాములు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈమాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక ఫలితాన్ని భక్తులకు ఇస్తారని,ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని,పుష్యమి నక్షత్రం ఉన్న రోజు,అష్టమి,నవమి,అమావాస్య,
శని త్రయోదశి రోజు స్వామివారిని కోలవడంతో
విశేష ఫలితం ప్రాప్తి ఇస్తుందన్నారు.స్వామివారినీ ఇష్టమైన నువ్వుల నూనె,నువ్వులు బెల్లము,
జమ్మి ఆకు,నల్లని వస్త్రాలు,నీలిరంగు జిల్లేడు పూలతో పూజించడంతో,దానం చేయడంతో స్వామివారి అనుగ్రహం ప్రాప్తిస్తుందని అన్నారు.

గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు. అనంతరం భక్తులకు వేదఆశీర్వచనం,ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,కమిటీ సభ్యులు కేంచే రాజేష్,ప్రభాకరచారి,పుల్లయ్య,అడ్వకేట్ వీర శేఖర్ చారి,శ్రీకాంత్ రెడ్డి,ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్,ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు వరప్రదాయని కళ్యాణ లక్ష్మి పథకం - సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్



**వెల్దండ( ప్రజా జ్యోతి) జనవరి 24:**

శనివారం చేర్యాకర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు వెల్దండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పేదింటి ఆడబిడ్డలకు వరప్రదాయిని కళ్యాణ లక్ష్మి పథకం అని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీఠ వేశారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మైసయ్య, ఉప సర్పంచ్ కొండలు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండి అలీలూద్దీన్, వార్డ్ మెంబర్ పురుగుల లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పురస్కారం అందుకున్న సైన్స్ అధికారి రాజశేఖర్ రావు




**నాగర్ కర్నూల్ :జనవరి 24ప్రజా జ్యోతి**

నాగర్కర్నూల్ జిల్లా సైన్స్ అధికారి తల్పునూర్ రాజశేఖర్ రావు ఉత్తమ సేవా పురస్కారాన్నిఅందుకున్నారు.అక్షరదాన్ ఇండియన్ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్మరియు ాజు=ు తెలంగాణ సంయుక్తంగా నిర్వహించిన అక్షరమాల కనెక్ట్ విత్ గేమ్స్కార్యక్రమం ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆన్?లైన్ లెర్నింగ్ సపోర్ట్ సేవలను సమర్థవంతంగా అందించినందుకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేశారు.కోవిడ్ అనంతరంపరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో,డిజిటల్ వనరుల వినియోగంలో,విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరచడంలో ఆయన చేసిన కృషిని ప్రశంసిస్తూ ఈ అవార్డును ఐఐటీ డైరెక్టర్ బి.స్ మూర్తి ప్రదానం చేశారు.కార్యక్రమంలో అక్షరదాన్ చైర్మన్ డా.ఎం.ఎస్.ఆర్. మూర్తి,ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్.మూర్తి,సీర్ట్ అధికారులుపాల్గొన్నారు.

# నాగపూర్--రేవల్లిలో తాగునీటి కష్టాలు

### - మాజీ ఎంపీటీసీ శ్రీశైలం ఆరోపణ

**రేవల్లి, జనవరి 24 (ప్రజా జ్యోతి):**

రేవల్లి మండలం నాగపూర్--రేవల్లి గ్రామంలో గత మూడు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ శ్రీశైలం ఆరోపించారు. మిషన్ భగీరథ మోటార్ కాలిపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయిందని, అధికారుల నిర్లక్ష్యం వల్ల గ్రామ ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆయన తెలిపారు. ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న నీరు గ్రామ అవసరాలకు సరిపోవడం లేదన్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి గ్రామస్తులకు తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చిట్టి రాజుల నరసింహ, దొడ్డి రాములు తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ పండుగను శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపుకోవాలి

## - ముందస్తు ఏర్పాట్లపై అధికారులకు ఆదేశాలు : కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, జనవరి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

జిల్లా వ్యాప్తంగా వచ్చే నెలలో ప్రారంభం కానున్న రంజాన్ మాసాన్ని శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పిలుపునిచ్చారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ముందస్తు ఏర్పాట్లలో భాగంగా రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్?తో కలిసి శనివారం కలెక్టరేట్?లోని వీసీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

రంజాన్ పండుగను క్షేమంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై ముస్లిం మత పెద్దల నుంచి సూచనలు, సలహాలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ, రంజాన్ మాసంలో మున్సిపాలిటీల్లో, గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు సురక్షితమైన తాగునీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈద్గా మైదానంలో రాళ్లు, రప్పలు తొలగించి డోజర్?తో ప్రార్థనలకు అనుకూలంగా చదును చేయాలని, లైటింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలని కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, అవసరమైతే మొబైల్ ట్రాన్స్ఫార్మర్లను సిద్ధంగా ఉంచుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు. మసీదుల వద్ద చెత్త, డ్రైనేజీలను శుభ్రం చేయాలని, అవసరమైన మైనర్ రిపేర్లు వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. రద్దీ మార్గాల్లో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. షబ్-ఎ-బరాత్ సందర్భంగా మసీదులు, పూర్వీకుల సమాధుల వద్ద పారిశుధ్యం, లైటింగ్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అలాగే గ్యాస్ రీఫిల్లింగ్?ను డిమాండ్?కు అనుగుణంగా నిరంతరం అందించాలని, చక్కెరకు అదనపు కోటా సరఫరా చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. రేషన్ షాపులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తెరిచి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రంజాన్ సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. మసీదుల మరమ్మతులు, ఈద్గాల పరిసరాల్లోని పొదల తొలగింపు, పరిశుభ్రత పనులు, నిరంతర నీటి సరఫరా, మైనర్ రిపేర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రంజాన్ మాసంలో రోడ్డుపక్క వ్యాపారులు, హాకర్లు, దుకాణాలు రాత్రి వేళల వరకు నిర్వహించుకోవడంలో ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.పోలీసు అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి శాంతిభద్రతలను కాపాడాలని, సమర్థవంతమైన ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని సూచించారు. మండల తహసీల్దార్లు పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ బహుమతులు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ముస్లిం మత పెద్దలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రోనిపల్లిలో గ్రామస్థాయి ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం



**ధన్వాద జనవరి 24(ప్రజా జ్యోతి)**

ధన్వాద మండలంలోని మంత్రోనిపల్లి గ్రామంలో విడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామస్థాయి ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు ఆర్థిక వ్యవహారాలపై విస్తృత అవగాహన కల్పించారుఆర్థిక అక్షరాస్యత అవగాహన కేంద్రం నుంచి వచ్చిన కౌన్సిలర్ బి మల్లేష్ మాట్లాడుతూ ఆర్థిక ప్రణాళిక మరియు బడ్జెట్ రూపకల్పన బ్యాంక్ ఖాతాల అవసరం వివిధ రకాల ఖాతాల పరిచయం గురించి వివరించారు అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధాన్ మంత్రి సురక్ష భీమా యోజన ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన అటల్ పెన్షన్ యోజన సుకన్య సమృద్ధి యోజన ముద్రా యోజనల ప్రయోజనాలను గ్రామ ప్రజలకు తెలియజేశారుఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం గురించి కూడా వివరించి మోసాల నుంచి ఎలా రక్షించుకోవాలో సూచనలు అందించారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ పంచాయతీ సెక్రటరీ గ్రామ సర్పంచ్ రవికుమార్ ఉప సర్పంచ్ ఎస్ ఆంజనేయులు గ్రామ వార్డు సభ్యులు తిరుపతితో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# అనుమతుల్లేని ఢిల్లీ ఇంటర్నేషనల్ స్కూల్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలి

## - లంచగొండి ఎంఈఓ లక్ష్మణ్ సింగ్, ఇన్‌చార్జి డీఈఓ ప్రవీణ్ కుమార్ లను విదులనుంచి తొలగించాలంటూ నిరసన చేపట్టిన విద్యార్థి సంఘాలు

**మహబూబ్‌నగర్, జనవరి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలో నూతనంగా ప్రారంభమవుతున్న ఢిల్లీ ఇంటర్నేషనల్ స్కూల్‌పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ సంఘాల ఆధ్వర్యంలో శనివారం అడ్మిషన్ హాల్ ఎదుట ఘాటైన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డీఈఓ, ఎంఈఓల నుంచి ఎలాంటి చట్టబద్ధమైన అనుమతులు లేకుండానే విద్యార్థులను చేర్చుకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్న ఢిల్లీ ఇంటర్నేషనల్ స్కూల్?పై తక్షణమే చర్యలు తీసుకుని మహబూబ్?నగర్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేని పాఠశాలలు యథేచ్ఛగా కొనసాగుతున్నా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం వెనుక లంచగొండితనమే ప్రధాన కారణమని తీవ్ర ఆరోపణలు చేశారు.

ఏఐఎస్ఎఫ్ నాయకుడు రాజు, ఎస్ఎఫ్ఐ నాయకుడు నందు, ఏఐవైఎఫ్ నాయకుడు రాము, డీవైఎఫ్?ఐ నాయకుడు ప్రశాంత్, గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ నాయకుడు భరత్ మాట్లాడుతూ, అనుమతులు లేకుండా స్కూల్ నిర్వహిస్తూ ప్రజలను మోసం చేస్తున్న యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దీనికి బాధ్యులైన ఎంఈఓ లక్ష్మణ్ సింగ్, ఇన్‌చార్జి డీఈఓ ప్రవీణ్ కుమార్‌లను వెంటనే విధుల నుంచి తొలగించాలని వారు స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని అనుమతుల్లేని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని నాయకులు హెచ్చరించారు. విద్యాశాఖ అవినీతిపై ప్రజల్లో తీవ్రమైన ఆగ్రహం వ్యక్తమవుతోందని, ఇది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడడమేనని వారు మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో ఎస్?ఎఫ్?ఐ, ఏఐఎస్?ఎఫ్ నాయకులు ఈశ్వర్, మహేష్, శేఖర్, అంజి, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.




# నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఫిట్ ఇండియా సైకిల్ డ్రైవ్

## - ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలో ర్యాలీ : కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్, జనవరి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లా కేంద్రంలో 'ఫిట్ ఇండియా సైకిల్ డ్రైవ్' అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.ఈ ర్యాలీ ఉదయం 9.00 గంటలకు ప్రధాన స్టేడియం మైదానం నుంచి ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తా మీదుగా సాగి తిరిగి ప్రధాన స్టేడియం వద్ద ముగుస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహనతో పాటు శారీరక దృఢత్వం పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు.ర్యాలీ అనంతరం ఉదయం 11.00 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో యువ ఓటర్లు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగ ఓటర్లను సన్మానించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమాన్ని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి, ఆర్డీవో, మహబూబ్?నగర్ అర్బన్ తహసీల్దార్ పర్యవేక్షించనున్నారని తెలిపారు. ఈఆర్ఓ, ఏఈఆర్ఓ స్థాయిలో సంబంధిత తహసీల్దార్లు కార్యక్రమాల నిర్వహణను సమన్వయం చేస్తారని కలెక్టర్ పేర్కొన్నారు

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఆర్‌వోలు--ఏఆర్‌వోలకు శిక్షణ

**మహబూబ్‌నగర్, జనవరి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

రాబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా జిల్లాలోని రిటర్నింగ్ అధికారులు (ఆర్‌వోలు), సహాయ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్‌వోలు) కోసం శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పాల్గొని, ఎన్నికల నిర్వహణలో తమకు కేటాయించిన విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా, న్యాయంగా నిర్వహించేందుకు ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆయన హితవు పలికారు. మహబూబ్?నగర్ మున్సిపల్ కార్పొరేషన్?తో పాటు భూత్?పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలకు చెందిన ఆర్?వోలు, ఏఆర్?వోలు ఈ శిక్షణలో పాల్గొన్నారు. మాస్టర్ ట్రైనర్లు నాగరాజ్, శ్రీకాంత్?లు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన చట్టపరమైన అంశాలు, విధానాలు, ప్రాయోగిక అంశాలపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లతో పాటు కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి సుధాకర్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధారణతోనే ప్రాణ రక్షణ

**మహబూబ్‌నగర్, జనవరి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) ముందు రహదారిపై ప్రయాణించే వాహన చోదకులకు హెల్మెట్ ధరించడం ఎంతటి అవసరమో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా రవాణా అధికారి రఘు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు వాహన చోదకులతో నేరుగా మాట్లాడి, ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చని, అనేక మంది హెల్మెట్ ధరించకపోవడం కారణంగానే ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ స్పష్టం చేశారు. హెల్మెట్ ధరించి రహదారిపై ప్రయాణిస్తున్న వాహన చోదకులను అభినందిస్తూ వారికి నోట్?బుక్స్, పెన్నులు అందజేసి ప్రోత్సహించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారుతుందని అధికారులు హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలంతా స్వచ్ఛందంగా భద్రతా నియమాలు పాటించాలని, ముఖ్యంగా యువత హెల్మెట్?ను అలవాటుగా మార్చుకోవాలని వారు పిలుపునిచ్చారు.



# యూరియా బుకింగ్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### – ఆగ్రో రైతు సేవ కేంద్రంలో రైతులకు అవగాహన : జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్

**మహబూబ్‌నగర్, జనవరి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

జడ్చర్ల మండలంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రం--2ను జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశమై యూరియా బుకింగ్ యాప్ వినియోగంపై పలు సూచనలు చేశారు. జిల్లాలో యూరియా విక్రయం పూర్తిగా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారానే జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. యూరియా కొనుగోలు చేయదలచిన రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి యూరియా బుకింగ్ యాప్?ను డౌన్?లోడ్ చేసుకుని, తమ మొబైల్ నంబర్?తో లాగిన్ కావాలని సూచించారు. అనంతరం పట్టాదారు పాస్?బుక్ వివరాలు నమోదు చేసి, వచ్చిన ఓటీపీ ద్వారా ఈ సీజన్?లో సాగు చేయనున్న పంట వివరాలను ఎంటర్ చేస్తే, రైతుకు సీజన్?కు సంబంధించిన యూరియా అర్హత యాప్?లో చూపిస్తుందని వివరించారు. అర్హత నిర్ధారణ అనంతరం ఫర్టిలైజర్ బుకింగ్ ఆప్షన్?ను ఎంచుకుంటే, జిల్లాలో ఎక్కడ యూరియా అందుబాటులో ఉందో రైతుకు స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. రైతులు తమకు సమీపంలోని మండలం, డీలర్?ను ఎంపిక చేసుకుని యూరియాను బుక్ చేసుకునే సదుపాయం ఉందని చెప్పారు. ఈ యాప్ అందుబాటులోకి రావడం వల్ల ఎరువుల దుకాణాల వద్ద రైతులు బారులు తీరే



పరిస్థితి, యూరియా దొరకక వెనుదిరిగే సమస్యలు తొలగిపోయాయని పేర్కొన్నారు. రైతులు తమ సమయాన్ని వృథా చేయకుండా ఇంటి నుంచే యూరియాను బుక్ చేసుకుని 24 గంటల వ్యవధిలో కొనుగోలు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. యాప్ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు మహబూబ్?నగర్ జిల్లాలో 49,750 మంది రైతులు మొత్తం 1,68,869 యూరియా బస్తాలను బుక్ చేసుకుని కొనుగోలు చేశారని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. నేటి తేదీ (24-01-2026) నాటికి రైతులు బుక్ చేసుకునేందుకు ఇంకా 13,905 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.రైతులంతా ఈ యూరియా బుకింగ్ యాప్?ను తప్పనిసరిగా వినియోగించి ప్రభుత్వ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# “పెద్దమారూర్ గ్రామంలో మూతపడిన గ్రంథాలయం

### -మూతపడిన నేతాజీ గ్రంథాలయాన్ని పునరుద్ధరణకు మంత్రి జూపల్లి కృషి చేయాలి

### - పెద్దమారూర్ గ్రామ రిటైర్డ్ టీచర్ మోహన్ సార్ విజ్ఞప్తి



**చిన్నంబావి,జనవరి 24 (ప్రజాజ్యోతి):**

గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని, ఖాళీ సమయాన్ని పుస్తకాలతో సద్వినియోగం చేసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులు నిత్యం ఉపన్యాసాలు ఇస్తూనే ఉంటారు. కానీ గ్రామాల్లో గ్రంథాలయాలు మూతపడితే వాటిని పునరుద్ధరించేందుకు మాత్రం ఎలాంటి చొరవ చూపడం లేదని పెద్దమారూర్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో నిధుల కొరత కారణంగా గత రెండేళ్లుగా మూతపడి ఉన్న నేతాజీ గ్రంథాలయాన్ని వెంటనే పునరుద్ధరించాలని కొల్లాపూర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక.సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును గ్రామస్తులు డిమాండ్ చేశారు.శనివారం పెద్దమారూర్ గ్రామంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు మోహన్ సార్ మాట్లాడుతూ, ఆర్థిక వనరుల లేమి కారణంగా గ్రామంలోని నేతాజీ గ్రంథాలయం రెండేళ్లుగా పూర్తిగా మూతపడిందన్నారు. గ్రంథాలయంలోని పుస్తకాలు దుమ్ము, బూజుతో నశించే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. దీని వల్ల గ్రామంలోని విద్యార్థులు, యువత, పాఠకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కనీసం రెండు దినపత్రికలైనా గ్రంథాలయానికి అందేలా చర్యలు తీసుకుని, గ్రంథాలయాన్ని సక్రమంగా నిర్వహించే విధంగా ప్రభుత్వం సహకరించాలని మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు. గ్రామంలో సుమారు 3 వేల మంది జనాభా ఉండగా, 1975లో 40 మంది సభ్యులతో నేతాజీ గ్రంథాలయం స్థాపించబడిందని మోహన్ సార్ గుర్తు చేశారు.అప్పట్లో బురుజుపై నిర్మించిన భవనంలో కందిళ్ల దీపాల వెలుగులో రాత్రిపూట రైతుల దగ్గర జీతాలు చేస్తున్నా పేద వారికి వయోజన విద్య బోధించేవారని తెలిపారు. అప్పటి కొల్లాపూర్ ఎమ్మెల్యే కె. వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ గోపాల్ రావు చేతుల మీదుగా గ్రంథాలయం ప్రారంభించబడిందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ద్వారా పుస్తకాలు, పత్రికలు తెప్పించి గ్రంథాలయాన్ని విజయవంతంగా నిర్వహించామని చెప్పారు.శ్రీశైలం ప్రాజెక్టు నీటి ముంపుతో పాత ఊరు విడిచి కొత్త గ్రామానికి వచ్చిన అనంతరం కూడా సభ్యులంతా కలిసి కొత్త గ్రంథాలయ భవనాన్ని



నిర్మించారని వివరించారు. గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీ వర్గాల పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంపొందించడంలో ఈ గ్రంథాలయం కీలక పాత్ర పోషించిందన్నారు.1983లో అక్షర కిరణం, సాక్షర భారత్, నిరంతర విద్య కార్యక్రమాల ద్వారా వయోజనులకు విద్య అందించామని, అప్పటి జిల్లా కలెక్టర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వయోజన పరీక్షలు కూడా నిర్వహించామని తెలిపారు. గ్రామస్తుల చందాలతో మట్టి కప్పును తొలగించి ఆర్?సీసీ కప్పు ఏర్పాటు చేసినప్పటికీ, ప్రస్తుతం రెండేళ్లుగా గ్రంథాలయం మూతపడి ఉండటం శోచనీయమన్నారు.ఈ విషయాన్ని పలుమార్లు మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం గ్రామస్తుల సహకారంతో మాత్రమే రెండు పత్రికలు వేయిస్తున్నామని తెలిపారు.51 ఏళ్ల చరిత్ర కలిగిన నేతాజీ గ్రంథాలయాన్ని విద్యార్థులు, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మోహన్ సార్ గ్రామస్తుల తరపున మంత్రి జూపల్లి కృష్ణారావును హృదయపూర్వకంగా కోరారు. గ్రామ పాఠశాలలోనే చదువుకున్న మంత్రికి గ్రామంతో ప్రత్యేక అనుబంధం ఉన్నందున ఆయన స్పందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కల్వకోల్ ఊసేనయ్య, కే. లక్ష్మయ్య, కాజా ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## యువకుడు శ్రీనాథ్ నాయక్ మృతి బాధాకరం...



**కల్వకుర్తి, జనవరి 24 (ప్రజా జ్యోతి):**

కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని బావోజి తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు హరిలాల్ నాయక్ కుమారుడు శ్రీనాథ్ నాయక్ (25)అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శ్రీనాథ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రీనాథ్ నాయక్ మృతి చెందడం బాధాకరమైన విషయమని హరిలాల్ నాయక్ ను ఓదార్చారు.ఆర్కపల్లి, బావోజీ తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## యువకులకు ఉద్యోగాలు కల్పించడమే టాస్క్ లక్ష్యం



**కల్వకుర్తి, జనవరి 24 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో రెండు నెలల పాటు దాదాపు 200 మంది ఈడబ్ల్యూఎస్ కేటగిరి విద్యార్థులకు టెక్నికల్ మరియు సాఫ్ట్ స్కిల్ విభాగాలలో శిక్షణ తరగతులు నిర్వహణ తర్వాత ప్రముఖ యు.బి.యస్ కంపెనీ వారు నిర్వహించిన ఇంటర్వ్యూ ప్రక్రియ ద్వారా నైపుణ్యం కల్గిన 41 మంది విద్యార్థులు ఆరు లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగ అవకాశం కల్పించినట్లు,టాస్క్ కార్యాలయంలో సి.ఇ.ఓ శ్రీకాంత్ సిన్హా, సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాల అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టాస్క్ టీం సభ్యులు తదితరులు ఉన్నారు.

## సొంత గ్రామానికి మేలు చేయాలని ఆలోచన అభినందనీయం

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తి, జనవరి 24 (ప్రజా జ్యోతి)**

సొంత గ్రామానికి మేలు చేయాలని ఆలోచన అభినందనీయమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శనివారంకల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని ఆర్కపల్లి గ్రామంలో నర్సంపల్లి వాస్తవ్యులు డాక్టర్ తుమ్మేటి బాల్ రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో శంకర నేత్రాలయ వైద్యులచే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత గ్రామానికి ఎంతో కొంత మేలు చేయాలని ఆలోచనతో అమెరికాలో ఉన్న డాక్టర్ తుమ్మేటి బాల్ రెడ్డి కుటుంబ సభ్యులు కలిసి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఉచిత వైద్య శిబిరంలో కంటి శుక్లాల శస్త్ర చికిత్స చేస్తున్నట్లు తెలిపారు, తేదీ 24 జనవరి నుండి జనవరి 30 వరకు కంటి వైద్య శిబిరం కొనసాగుతుందని తుమ్మేటి బాల్ రెడ్డి తెలిపారు,కార్యక్రమంలో డాక్టర్ తుమ్మేటి బాల్ రెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యులు మాడుగుల తహసీల్దార్ వినయ్ సాగర్, ఎస్ఐ నాగరాజు,ఎంఈఓ సర్దార్ నాయక్ మరియు ఆర్కేపల్లి సర్పంచ్ భాగ్యలక్ష్మి తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, ఆర్కేపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.యువకుడు శ్రీనాథ్ నాయక్ మృతి బాధాకరం...



# పేద విద్యార్థుల ఐఐటీ కల నిజం చేసేందుకే ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ

**– 150 మంది ఎంపికకౌ నెల రోజుల పాటు ఉచిత వసతి భోజనంతో శిక్షణ : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**




**మహబూబ్‌నగర్, జనవరి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, ప్రతిభావంతులైన విద్యార్థులు ఐఐటీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో చేరాలనే కలను సాకారం చేసేందుకే పూర్తిగా ఉచితంగా, స్వంత నిధులతో నెల రోజుల రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు మహబూబ్?నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్?నగర్ నగరంలోని బోయపల్లిలో ఉన్న వై టీ సీ భవనంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ పాఠశాలల్లో అపారమైన ప్రతిభ ఉన్నప్పటికీ సరైన మార్గనిర్దేశం, శిక్షణ లేకపోవడంతో అనేక మంది విద్యార్థులు వెనుకబడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.600 కోట్లతో ఐఐటీ కళాశాల నిర్మాణానికి ఈ నెల 16న భూమిపూజ నిర్వహించి, ముందుగా రూ.200 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. గత సంవత్సరం ఉమ్మడి మహబూబ్?నగర్ జిల్లా నుంచి ఐఐటీలో కనీసం 5 శాతం మంది విద్యార్థులు కూడా ప్రవేశం పొందలేకపోయారని పేర్కొన్నారు. కనీసం ఈ ఏడాది అయినా 15 నుంచి 20 శాతం మంది విద్యార్థులు ఐఐటీలో సీట్లు సాధించాలనే లక్ష్యంతో మహబూబ్?నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఉత్తర తెలంగాణతో పోలిస్తే మహబూబ్?నగర్ విద్యారంగంలో వెనుకబడి ఉందని, అయితే ఇప్పుడు జిల్లాకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడంతో ఎదగడానికి అపూర్వ అవకాశం లభించిందన్నారు. ఐఐటీ ఉన్న ప్రాంతానికి చెందిన విద్యార్థులే ఎక్కువ సంఖ్యలో అడ్మిషన్లు పొందాలనే ఉద్దేశంతో ఈ నెల 10న నగరంలోని మాడ్రన్ స్కూల్?లో మెరిట్ పరీక్ష నిర్వహించామని చెప్పారు. ఈ పరీక్షకు జిల్లా పరిధిలోని 17 మండలాల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 750 మంది విద్యార్థులు హాజరుకాగా, మెరిట్ ఆధారంగా 150 మందిని ఎంపిక చేశామని తెలిపారు. ఇందులో మహబూబ్?నగర్ నియోజకవర్గం నుంచి 75 మంది, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల నుంచి మరో 75 మంది విద్యార్థులు ఉన్నారని వివరించారు. ఎన్?ఏసీ అనుమతులు తీసుకొని జిల్లా విద్యాశాఖ అధికారులతో సంప్రదించి ఈ శిక్షణ నిర్వహిస్తున్నామని, ఈ నెల 27 నుంచి అనుభవజ్ఞులైన అధ్యాపకుల బృందం ద్వారా ఐఐటీ ప్రవేశానికి అవసరమైన విధంగా లోతైన శిక్షణ అందిస్తామని చెప్పారు. ఈ శిక్షణ పూర్తిగా రెసిడెన్షియల్ విధానంలో జరుగుతుందని, వసతి, భోజనం, అధ్యయన వసతులు అన్నీ ఉచితంగానే కల్పిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ఐఐటీ వంటి జాతీయ స్థాయి సంస్థల్లో రాణించగలరనే నమ్మకాన్ని కల్పించడమే తన లక్ష్యమని, ఒకసారి అవకాశం లభిస్తే వారు దేశస్థాయిలో ప్రతిభ చాటుతారని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా విద్యారంగంలో సమూల మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, తెలంగాణ వ్యాప్తంగా దీనిపై చర్చ జరుగుతోందన్నారు. మహబూబ్?నగర్?ను ఎడ్యుకేషనల్ హబ్?గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పార్టీలకు అతీతంగా పని చేస్తున్నామని తెలిపారు. గత పదేళ్లలో విద్యారంగానికి తగిన నిధులు కేటాయించలేదని విమర్శించిన ఆయన, గత రెండేళ్లలో మాత్రం ప్రతి కళాశాలకు గణనీయమైన నిధులు మంజూరు చేయించామని వెల్లడించారు.

ఎంవీఎస్ డిగ్రీ కళాశాలకు రూ.30 కోట్లు, బాలుర జూనియర్ కళాశాల అదనపు తరగతి గదులకు రూ.2 కోట్లు, ఒకేషనల్ జూనియర్ కళాశాలకు ఆధునిక క్యాంపస్, ఎంవీఎస్ బాలుర జూనియర్ కళాశాలకు రూ.7.95 కోట్లు, ఎన్టీఆర్ బాలికల జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.6.86 కోట్లు మంజూరు చేయించినట్లు వివరించారు. రాజకీయ నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే ఇలాంటి ఫలితాలు సాధ్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, వలసల జిల్లాను చదువుల జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఐఐటీలో సీట్లు సాధించే స్థాయికి చేరుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇన్?చార్జి గోనెల శ్రీనివాసులు, మహబూబ్?నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, వందేమాతరం ఫౌండేషన్ కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, సోము భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్‌తో సృజనాత్మక

**‘అరైవ్ – అలైవ్’తో భద్రత ఫాతిమా విద్యాలయంలో పేరెంట్స్--టీచర్స్ మీటింగ్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులకు దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ జానకి**



**మహబూబ్‌నగర్, జనవరి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ పట్టణంలోని ఫాతిమా విద్యాలయంలో పేరెంట్స్--టీచర్స్ మీటింగ్‌తో పాటు సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.జానకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యాలయ యాజమాన్యం ఎస్పీకి ఘన స్వాగతం పలికింది. కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, ప్రసంగాలను వీక్షించి వారి ప్రతిభను అభినందించారు. సైన్స్ ఫెయిర్‌లో భాగంగా విద్యార్థులు రూపొందించిన వివిధ నమూనాలను పరిశీలించి, వాటి వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత ప్రతిబింబించేలా ఉన్న ప్రాజెక్టులను ప్రశంసించారు. తదనంతరం జరిగిన పేరెంట్స్--టీచర్స్ మీటింగ్?లో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో పాఠశాలలో అధ్యాపకులు, ఇంట్లో తల్లిదండ్రులు సమానంగా కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. అధ్యాపకులు బోధించిన అంశాలను తల్లిదండ్రులు ఇంట్లో పిల్లలతో చర్చించాలని, వారి ప్రవర్తన, అభివృద్ధిపై నిరంతరం అధ్యాపకులతో సంప్రదింపులు కొనసాగించాలని సూచించారు. సైన్స్ ఫెయిర్‌లాంటి కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనడం వల్ల వారిలో పరిశోధనా దృక్పథం, సృజనాత్మకత పెరుగుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారానే భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు తయారవుతారని విద్యార్థులను ఉద్దేశించి ప్రోత్సాహకరంగా మాట్లాడారు. అనంతరం పోలీస్ శాఖ చేపడుతున్న ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్?బెల్ట్ వినియోగించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, అధిక వేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్లు ప్రాణాలకు ముప్పుగా మారుతాయని హెచ్చరించారు. చిన్నపాటి నిర్లక్ష్యమే విలువైన ప్రాణాలు కోల్పోయే పరిస్థితికి దారితీస్తుందని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మణ్ నాయక్, ఫాతిమా విద్యాలయ ప్రిన్సిపాల్ రాజమ్మ, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# వనపర్తి వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి మరో రూ.4 కోట్లు

**– ఆలయ అభివృద్ధికి సీఎం సహకారం, ఆలయానికి నూతన వైభవం**
**– ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, జనవరి 24 (ప్రజా జ్యోతి):**

వనపర్తి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి మరో రూ.4 కోట్లు తీసుకురానున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు. వచ్చే సంవత్సరం నాటికి ఆలయానికి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రస్తుతం రూ.1 కోటి వ్యయంతో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలయ ఆవరణలోనే పెరిగిన వ్యక్తి కావడంతో ఇక్కడి సమస్యలు ఆయనకు పూర్తిగా అవగాహనలో ఉన్నాయని తెలిపారు. ఆలయ అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు ముఖ్యమంత్రి సుముఖంగా ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో మొదటి విడతగా ఆలయ అభివృద్ధికి రూ.1 కోటి నిధులను మంజూరు చేయించారని, ఆ నిధులతో చేపట్టిన పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. చదువుకునే రోజుల్లో తానూ ఈ ఆలయ ఆవరణలో తిరిగిన వ్యక్తినని గుర్తు చేస్తూ, భగవంతుని సేవలో తన వంతు కృషి చేస్తానని, ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు నిరంతరం ప్రయత్నిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, లక్కాకుల సతీష్, ఎస్?ఎల్?ఎన్ రమేష్, మాజీ కౌన్సిలర్లు వెంకటేష్, జంపన్న, బ్రహ్మం చారి, యాదగిరి, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.2

# యశోద ఆసుపత్రిలో తక్కువ ఖర్చుతో పేదలకు కార్పొరేట్ వైద్యం

**యశోద ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రంజిత్ డాక్టర్ చంద్రమౌళి..**

కల్వకుర్తి జనవరి 24(ప్రజా జ్యోతి):

రోగులకు సత్వరమైన సేవలను అందించి వారికి ప్రాణాలను నిలబెట్టడంలో యశోద ఆసుపత్రి ముందుందని వాస్క్యులర్ ఎండో వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ రంజిత్,ప్లాస్టిక్ సర్జరీ డాక్టర్ చంద్రమౌళి పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని యుటిఎఫ్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందనంతగా ఉంటుందని అపోహ పడుతుంటారని వారు పేర్కొంటూ యశోద ఆసుపత్రిలో రోగుల ప్రాణాలను కాపాడేందుకే మొదటి ప్రాధాన్యతను ఇస్తామని వారు పేర్కొన్నారు. ఇటీవల కాలంలోమలక్ పేట యశోద ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స చేసి ప్రాణపాయంతో వ్యక్తిని కాపాడినట్లు పేర్కొన్నారు. కుడి చేతి మృదువైన కండరాలు కణజాలాన్ని పునరుద్ధరించేందుకు, చేసి బ్రాకియేలు ఆర్టెరీ బైపాస్, రక్త ప్రవాహం పునరుద్ధరించడానికి,ఎక్స్ ఫ్లోరేషస్ బ్రాకియేలు రేడియల్స్ ఫ్లాప్ ఎస్ ఎస్ జి (స్కిన్ గ్రాఫ్టింగ్ ) దెబ్బతిన్న కండరాలను కణజాలాన్ని పునరుద్ధరించడానికి యశోద హాస్పిటల్ మలక్ పేట అందుబాటులో ఉన్న అత్యాధునిక వాస్క్యులర్ మరియు ప్లాస్టిక్ సర్జరీ సదుపాయశీ ఉందని వారన్నారు. అరుదైన సర్జరీ చేసి రోగి ప్రాణాలు కాపాడడం జరిగిందని తెలిపారు. శాస్త్ర చికిత్స చేసిన వివరాలను వారు వెల్లడిస్తూ తలకొండపల్లి మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన జంగయ్య జాజాల 50 సంవత్సరాలు ? గ్లాస్ కటింగ్ మిషన్ వల్ల కుడి చేతికి తీవ్రమైన గాయం కావడంతో స్థానిక ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేసుకున్న అనంతరం రక్త ప్రవాహం ఆగిపోవడం వల్ల పరిస్థితి క్లిష్ట పరిస్థితిలో మలక్ పేట యశోద హాస్పటల్ కు రిఫర్ చేశారు. వైద్య బృందం సకాలంలో స్పందించి శస్త్ర చికిత్స చేసి రోగి ప్రాణాలు కాపాడామని తెలిపారు. రక్తనాళాలు మూసుకుపోవడం వల్ల చేతి లేక కాలి భాగానికి రక్త ప్రవాహం ఆగిపోవడం చికిత్స చేయకపోతే అవయం పనితీరు కోల్పోవడం లేదా ప్రాణాపాయం సంభవించవచ్చు ఏమాత్రం ఆలస్యం చేయకుండా డాక్టర్ను సంప్రదించి తగిన చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. ఈ విజయవంతమైన శస్త్రచికిత్సను సహకరించిన వైద్య బృందాన్ని యశోద హాస్పిటల్ యాజమాన్యం అభినందించిందిని అసోసియేట్స్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్, సీనియర్ మేనేజర్ వాసు కిరణ్ రెడ్డి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

